GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

సంపుటి : 7 | సంచిక : 340 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 19.06.2025 | పేజీలు : 3

## మారేడుమిల్లి అడవుల్లో ఎన్ కౌంటర్..

### ముగ్గురు మావోయిస్టులు మృతి



**టి మీడియా, జూన్ 18, మారేడుమిల్లి** మావోయిస్టులకు మరో ఎదురదెబ్బ తగిలింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో బుధవారం తెల్లవారు జామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయ మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్ ,జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ (ఉనమరో మావోయిస్టు అంజుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎన్‌కౌంటర్ ఘటనాస్థలి నుంచి మావోయిస్టులు పరారయ్యారు. మరి కొంతమంది మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో మారేడుమిల్లి అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది

## చక్రబంధంలో....
# రేషన్ డీలర్లు

- దుకాణాల్లో దొడ్డు బియ్యం నిల్వలు
- గోదాంల వద్ద పడిగాపులు
- భద్రపర్చడంలో ఇబ్బంది


దొడ్డు బియ్యం బస్తాలకు పట్టిన పురుగులు


పందికొక్కులు కొరకడంతో చెల్లాచెదురుగా పడిన బియ్యం




ఖమ్మంలో బియ్యం నో స్టాక్ బోర్డు

**టి మీడియా.జూన్ 18,హైద్రాబాద్ బ్యూరో :** తెలంగాణ పౌరసరఫరాల శాఖ అధికారుల అలసత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అది రేషన్ డీలర్లను సైతం ఇబ్బందులకు గురిచేస్తోంది. తెలంగాణ సర్కారు ఏప్రిల్ నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించింది. అంతకు ముందు పంపిణీ చేసిన దొడ్డుబియ్యం నిల్వలు చాలా రేషన్ దుకాణాల్లో అలాగే మిగిలిపోయాయి. ఇప్పుడు వాటిని భద్రపర్చడం డీలర్లకు తలనొప్పిలా మారింది.

**ప్రభుత్వ గోదాముల్లో నిల్వలు**

పలు రేషన్? షాపుల్లో దొడ్డుబియ్యం బస్తాలకు ఏకంగా పురుగులు పట్టి పనికిరాకుండా పోతున్నాయి. చాలాచోట్ల ఎలుకలు, పందికొక్కుల బెడదతో వాటిని కాపాడుకొనేందుకు అదనపు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన గోదాముల్లో నిల్వ ఉన్న వాటి పరిస్థితీ కూడా అంతే. మిగిలిన దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవటంలో జరుగుతున్న ఆలస్యం ఈ సమస్యను మరింత తీవ్రం చేస్తోంది.

**తరలింపుపై లోపించిన స్పష్టత**

సన్నరకం బియ్యం పంపిణీ ప్రారంభం నాటికి పౌరసరఫరాల శాఖ పరిధిలో నిల్వ ఉన్న దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలనే దానిపై ఎలాంటి ఆలోచన చేయలేదు. రేషన్‌షాపులకు సరఫరా చేసిన కోటాలో మిగిలిపోయిన ధాన్యం నిల్వలను వెనక్కి తీసుకొనే విషయంలో స్పష్టత లేదు. దీంతో వాటిని డీలర్ల వద్దే ఉంచాలంటూ అధికారులు కేవలం మౌఖికంగా చెప్పారు. ఎప్పుడు తీసుకుంటారనే విషయంపై ఎవరూ మాట్లాడటం లేదు. దొడ్డురకం బియ్యంలో కలిపిన ఫోర్టిఫైడ్ రైస్ కారణంగా పురుగు పట్టి వేగంగా వ్యాపిస్తున్నట్లు చెబుతున్నారు.

**దొడ్డు బియ్యం బస్తాల వద్ద గమ్ ప్యాడ్**

బియ్యాన్ని భద్రపర్చడానికి అదనంగా తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎలుకలు బస్తాలన్ని కొరుకుతూ బియ్యాన్ని మొత్తం చిందర వందర చేస్తున్నాయని, ఎలుకలను పట్టి దూరంగా వదిలేసేందుకు గమ్‌తో ఉండే అట్టలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అదనంగా ఖర్చు చేయడం తమకు ఇబ్బందిగా ఉందని ఓ డీలరు తెలిపారు. బియ్యం నిల్వలు ఎక్కువగా ఉండటంతో ఎలుకలు, పందికొక్కులు ఇంట్లోకి వస్తున్నాయని మరో డీలరు వాపోయాడు. వీటి రికవరీకి ఆలస్యం చేస్తే తూకంలో వ్యత్యాసాన్ని మా నుంచి వసూలు చేస్తారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

**- రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు**

కరీంనగర్‌లో నివాసముండే రమేశ్ అనే ఓ ప్రైవేటు ఉద్యోగి రేషన్ బియ్యం తెచ్చుకుందామని జూన్ మొదటి వారంలో వావిలాలపల్లి చౌక ధరల దుకాణానికి వెళ్లారు. ఎక్కువ మంది ఉండటంతో కొంత సమయం వేచి ఉండి ఇంటికి తిరుగుముఖం పట్టారు. మళ్లీ 17వ తేదీన వెళ్తే అది క్లోజ్? చేసి ఉంది. కోటా అయిపోవడంతో మూసి వేశారని, మళ్లీ కోటా వచ్చాక ఇస్తామని రేషన్ షాప్ డీలర్ చెప్పారు.ఇది ఒక రమేశ్ సమస్య మాత్రమే కాదు. ఎంతో మంది రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్నారు. అదేవిధంగా రేషన్? సరఫరా చేసే గోదాం వద్ద రేషన్ షాప్‌ల డీలర్లు పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది. తూకంలోనూ తక్కువ వస్తున్నాయని కొంతమంది డీలర్లు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు వేబ్రిడ్జి వద్ద అయినా తూకం వేసి ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. నగరంలోని కిసాన్‌నగర్, వావిలాలపల్లి, సీతారాంపూర్, సుభాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో రేషన్ దుకాణాల్లో నిల్వలు నిండుకున్నాయి. 2 రోజులుగా దుకాణాలు మూసి వేశారు.

**రొటేషన్ పద్ధతిలో**

నగరంలో 72 రేషన్ దుకాణాలుండగా, పదింటికి ఒక గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. ఆయా గ్రూపులను ఏ, బీ, సీ, డీ అంటూ వర్గీకరించి ఒక్కో గ్రూపునకు రొటేషన్ వారీగా బియ్యంను రవాణా చేస్తున్నారు. ఈనెలలో భారీ మొత్తంలో రవాణా చేయాల్సి రావడం, లబ్ధిదారులకు 3 నెలలవి ఒకేసారి ఇవ్వాల్సి ఉండటంతో ఎప్పటికప్పుడు నిండుకుంటున్నాయి. రొటేషన్‌లో తమ వంతు వచ్చే వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ విధంగా మూడు, నాలుగు రోజులు షాప్ బంద్ ఉంటుంది.

**నేరుగా రవాణా**


గోదాం నుంచి బియ్యాన్ని సరఫరా చేసేందుకు అదనంగా 3 వ్యాన్లు పెంచినప్పటికీ డిమాండ్‌కు తగినట్లు సరఫరా కావడంలేదు. దీన్ని అధిగమించేందుకు అధికారులు నేరుగా రవాణా చేస్తుండగా 100 టన్నులకు ఒక టన్ను తక్కువగా వస్తున్నాయని డీలర్లు ఆరోపిస్తున్నారు. ఇదే లోడ్ ప్రైవేట్ వే బ్రిడ్జి వద్ద చేపట్టి కోటాకు అనుగుణంగా తూకం వేస్తే బాగుంటుందని వారు చర్చించుకుంటున్నారు.కరీంనగర్? జిల్లాలో ఇప్పటి వరకు 14 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశారు. 100 టన్నులకు ఒక టన్ను చొప్పున డీలర్లకు తక్కువ వస్తే అవి పక్కదారి పట్టినట్లేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఆ శాఖ విజిలెన్స్ విచారణ చేయించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడతున్నారు.

**తూకంలో తక్కువ**

'తూకం వేయకుండా బియ్యం సరఫరా చేయడం వల్ల తక్కువ వస్తున్నాయి. నాకు 3 నెలల కాలానికి 420 టన్నుల బియ్యం రావాల్సి ఉండగా 15 రోజులుగా తిప్పుకొంటూ 300 టన్నులు బియ్యాన్ని రవాణా చేశారు. దీంట్లోనూ 3 టన్నుల బియ్యం తక్కువగా వచ్చింది. మిగతా 120 టన్నుల బియ్యం కోసం 3 రోజులుగా గోదాం వద్దకు తిరుగుతున్నా' అని అల్లునూర్ డీలర్ మల్లారెడ్డి తెలిపారు.

## ఊరికో బస్సు... ఇంటికో దీపం

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- మహిళల ఉచిత బస్సు కు 6210 కోట్ల చెల్లింపు





**టి మీడియా, జూన్ 18,మధిర:**ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కార్యక్రమంలో రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు.ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు
# గోదావరి జలాల తరలింపు

- కేసీఆర్, జగన్ చర్చించుకున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం
- కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలు ప్రదర్శన

**టి మీడియా,జూన్ 18,హైద్రాబాద్ బ్యూరో :**రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వంపై బురద చల్లేందుకు బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది : గతంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వీడియోలు సీఎం రేవంత్ రెడ్డి ప్రదర్శించారు. గోదావరి జలాలపై 2019 అక్టోబర్‌లో కేసీఆర్, జగన్ సమావేశమయ్యారని, గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారని అన్నారు. సీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తానని కేసీఆర్ అన్నట్లు నమస్తే తెలంగాణలో రాశారని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉందని, రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని గుర్తు చేశారు.కేసీఆర్- జగన్ చర్చల సారాంశాన్ని తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని అన్నారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో పాల్గొని కేంద్రానికి కేసీఆర్, హరీశ్‌రావు ఏం చెప్పారో అందరికీ తెలియాలని, రైతుల ప్రయోజనాలను కాపాడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కొన్ని వాస్తవాలను కూడా ప్రజల ముందు ఉంచుతున్నామని, ఎంతో అనుభవం ఉందన్న వారే రాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. ప్రజలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారం పోయాక మరో విధంగా మాట్లాడుతున్నారని,చచ్చిపోయిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ ఉద్వేగాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. సాగునీటి



పారుదలశాఖ పదేళ్ల పాటు కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉందని, ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందని, తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని సీఎం అన్నారు.ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు : 21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించిందని, ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారని, 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరేనన తెలిపారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నామని, నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తామని, గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించామన అన్నారు. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారని గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారిందని అన్నారు.

**రాజకీయ దురుద్దేశంతో సమావేశం**

: మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న బీఆర్?ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందని అన్నారు.

## జగనన్న కాలనీల్లో
# కట్టని ఇళ్లు

- రూ.2 కోట్లు కొట్టేసిన అక్రమార్కులు



**టి మీడియా, జూన్ 18,అమరావతి బ్యూరో :** జగనన్న లేఔట్లలో అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. పేదలకు సొంతిల్లు పేరిట గత ప్రభుత్వంలో ఏర్పాటైన జగనన్న కాలనీల్లో భూసేకరణ నుంచి ఇళ్ల నిర్మాణం వరకు అవినీతి తాండవించినట్లు అప్పట్లోనే తీవ్ర విమర్శలొచ్చాయి. పెడనలో మూడు ప్రదేశాలలో ఏర్పాటు చేసిన లేఔట్లకు రైతుల నుంచి సేకరించిన 38.02 ఎకరాల భూమిలో రూ.కోట్ల రూపాయల కమీషన్‌గా చేతులు మారినట్లు ఆరోపణలు రాగా తాజాగా ఇళ్లను నిర్మించకుండానే బిల్లులు

మిగతా 3లో..




## తెలంగాణ ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సచివాలయంలో రాష్ట్ర ఎంపీల సమావేశం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్

**టి మీడియా, జూన్ 18, హైదరాబాద్ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్

మిగతా 3లో..

# ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ

• **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఒ లు, పంచాయతీ సెక్రటరీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్యం, ఉపాధి హామీ పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలు తప్ప అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ మంజూరు పత్రాలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 6700 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 594 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గ్రౌండింగ్ లో చాలా వెనకబడిపోయామని తెలిపారు. రేపు ఆయా మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతుల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలని, సమావేశంలో ఇల్లు గ్రౌండింగ్ చేసేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 400 - 600 చదరపు ఫీట్లలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, వెంటనే ముగ్గులు పోసి జియో ట్యాగింగ్ ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులను మండలములోని మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించాలని సూచించారు. ఇల్లు పూర్తి చేసేందుకు దశల వారీగా రూ. 5 లక్షలు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని కేవలం ఇసుక రవాణ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రేపటి నుండి రోజువారీగా గ్రౌండింగ్ రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు.

**పారిశుధ్యం**

గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక ఇంటింటికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువనీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిలువనీరు కుంటలు ఉంటే ఆయిల్ బాల్, గాంబియా చేపలు వదలాలని సూచించారు. హోటల్లో పనిచేసే వంటమనుషులకు జ్వరం పరీక్షలు చేయించాలన్నారు.

## హరిత వనోత్సవం

గ్రామాల్లో మొక్కలు ఎక్కడెక్కడ నాటనున్నారో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే 15 రోజుల్లో గుంతలు పూర్తి చేసి మొక్కలు నేయడం ప్రారంభించాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్, చేయించా లన్నారు. నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలని, మొక్కలు నాటక ముందు నాటిన తర్వాత ఫోటోలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఈ రెండు స్కీమ్ లు చాలా తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, గ్రామంలోని అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది, ప్రజలందరికీ బీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ లు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లోకి వస్తారని, గ్రామంలో ముందురోజు టామ్ టామ్ చేయించి బీమా చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జూన్ లో రెన్యువల్ చేయించాలన్నారు. అంగన్వాడి భవనం మంజూరు అయిన గ్రామాల్లో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా 12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.పి. ఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎల్డియం శివకుమార్, అసిస్టెంట్ ఎల్ డి.యం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు

• **పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు**

**టీ మీడియా జూన్ 18 ,పెద్దపల్లి బ్యూరో :**

ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో 33 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మరియు 22 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేసి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణరావుఅనంతరం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసి తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పట్టాలను ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ దీరజ్ , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకై ఉద్యమం

• **నాగనమోని చెన్న రాములు బీసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**టీ మీడియా, జూన్ 18 ,వనపర్తి బ్యూరో :**




బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహా దీక్షలు కార్యక్రమంలో పాల్గొని బీసీ ఫెడరేషన్ బీసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనముని చెన్నా రాములు ముదిరాజ్ మాట్లాడుతూ 78 సంవత్సరాలుగా బీసీలకు అన్ని పార్టీలు ప్రభుత్వాలు అన్యాయం చేశాయని ఈనాటికి నూటికి 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వకపోవడం దారుణం అన్నారు ఇక ఉపేక్షించే సమస్య లేదు ఉపన్యాసాలు కాదు ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు . అగ్రకులాల నేతృత్వంలోని పార్టీలలో పనిచేస్తున్న బీసీ నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలో ముందుకు నడవాలని బీసీ సంఘాల పేరుతో పనిచేస్తున్న నాయకులు రాజకీయ పార్టీల పదవులకు ఆశపడకుండా ఆ పదవులకు రాజీనామా చేసి నేరుగా బీసీ ఉద్యమానికి నాయకత్వం వహించి బీసీ అజెండాతో ముందుకు నడవాలని తెలంగాణ రాష్ట్రంలోనూ దేశంలోనూ పల్లె పల్లెలో బీసీ ఉద్యమాన్ని మేల్కొల్పాలని ఎక్కడికక్కడ స్తంభింపజేసి ప్రభుత్వాలకు నిరసన తెలియజేస్తే తప్ప బీసీల డిమాండ్ సాధించలేమని , బీసీలను నిర్లక్ష్యం చేస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం తప్పదని బీసీలకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ పార్టీలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హాజరై బీసీల డిమాండ్ల సాధన కోసం అందరం ఒకటే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మాజీ స్పీకర్ మధుసూదనా చారి, డాక్టర్ వినయ్ కుమార్ కోలా జనార్దన్ గౌడ్ గుజ్జ కృష్ణ , దాసు సురేష్ జగదీశ్వర్ యాదవ్ , నందకుమార్ , పగిడాల సుధాకర్ ముదిరాజ్ తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు .

## మంత్రి బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే డా.గడ్డం వివేక్ వెంకటస్వామి

**టీ మీడియా ,జూన్ 18 ,మంచిర్యాల బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ఈరోజు కుటుంబ సమేతంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మినిస్టర్ ఛాంబర్ నం. 20, 21 %ు% 22 లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి , ఎమ్మెల్యే నాగరాజు గారు, చెన్నూరు నియోజకవర్గానికి చెందిన పలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజుతోనే అధికారిక పనులకు శ్రీకారం చుట్టిన డా. వివేక్ వెంకటస్వామి, రాష్ట్రంలోని కార్మిక వర్గ అభ్యున్నతితో పాటు, ఉపాధి అవకాశాల సృష్టిని లక్ష్యంగా తీసుకుని, పారదర్శకమైన పాలన అందిస్తానని తెలియజేశారు.




## వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

**టీ మీడియా ,జూన్ 18 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**

విద్యాసంస్థకు 100 మీటర్స్ పరిధిలో ఉన్న దుకాణాలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను ,మత్తు పదార్థాలను అమ్మకూడదు. విద్య సంస్థలకు చుట్టూ ప్రక్కల దొంగ చాటుగా పొగాకు అమ్మేవారు కానీ మరియు అనధికారంగా మద్యం అమ్మేవారు కానీ లేక డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యలు అమ్మేవారు ఉన్నారేమో విద్య సంస్థల యాజమాన్యం నిఘా ఏర్పాటు చేసుకొని పోలీస్ లకు సమాచారం అందించాలి. విద్య సంస్థల ప్రవర్తన నియామవాలి లో పొగాకు వాడకం నిషేధంలి వంటి మార్గదర్శకాలను చేర్చాలి. విద్య సంస్థలో పొగాకు మద్యం డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించాలి. ప్రాంగణంలో సిగరెట్టు/ బీడీలు తాగిన పీకలు మరియు గుట్కా పొగాకు ఉమ్మి వేసిన మచ్చలు ఉండకూడదు. ప్రవేశ సరిహద్దు గోడకు పొగాకు రహిత విద్య సంస్థ అనే సంకేతాలను ఏర్పరచాలి. లోపల/చుట్టుపక్కల పొగాకు త్రాగడం నిషేధం వంటే సైన్ బోర్డులను ఏర్పరచాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ .ఎస్. మహేందర్ సైబర్ క్రైమ్ డీయస్పి సుభాష్ చంద్ర బోస్ డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ . మధు సుధన్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.




## సిపిఐ నాల్గవ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

• **పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్**

**టీ మీడియా, జూన్ 18: రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణపూర్ లో బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలోమంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21,22, తేదీలలో మంచిర్యాలలో నాలుగవ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కలవేని శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య లు పాల్గొంటున్నారని అన్నారు. ఈ బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు,ప్రజా సంఘాలు, యూనియన్,విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల గొప్ప విజయం

• **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యుల గొప్ప విజయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. బుధవారం వనపర్తి పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం. ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఈపిఆర్ జగదీష్ పుట్టిన రోజువేడుకలు

**టీ మీడియా , జూన్ 18 ,పెద్దపల్లి బ్యూరో:**



ఎంపీడీవో కార్యాలయం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ.గోపగోని సారయ్య గౌడ్‌లి ఆధ్వర్యంలో ఘనంగా ఏఈ,జగదీష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఏ ఈ, జగదీష్ కి పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియపరుస్తూ భగవంతుడు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్యఏఎంసీ చైర్మన్నామిడితిరుపతిరెడ్డి మాజీసర్పంచులుమాజీ ఎంపిటిసిలు డైరెక్టర్లుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .ప్రభుత్వ అధికారులు ఏం పి డి ఓ పూర్ణచంద్రరావు, ఎస్ ఈ పంచాయత్ రాజ్ చక్రవర్తి,డి ఈ రవీందర్, దేవేందర్ ,ఎస్ ఈ శంకర్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు

• **ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం**

**టీ మీడియా,జూన్ 18,గోదావరిఖని :**




రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేని,నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు అనుమతులు లేకున్నా, రంగు రంగుల కరపత్రాలతో, హంగుఆర్భాటాలతో,ఆ కర్షించేవిధంగా, లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ, మాపాఠశాలలో చేరితేఫీజులో రాయితీకల్పిస్తామని, మాయ మాటలు చెప్పి,చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ,మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులుకూడాపాఠశాలలకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా, లేవా,అని తెలుసుకొని చేర్పించాలని ఆయన అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న,ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్,రామగుండం మండలం అధ్యక్షులు మాతంగి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టీ మీడియా, జూన్ 18,వరంగల్ బ్యూరో :**



అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 న జరగనున్న సంగతి తెలిసిందే. జూన్21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం కనుక కౌన్ డౌన్ గా ఉచిత యోగా తరగతులు ప్రతి రోజు ఉదయం 5.30 గం. నుండి 7 గం. ల వరకు గణపతి డిగ్రీ కళాశాల, పరకాల ఆవరణలో జరుగుతున్నవి. యోగా గురువు కొలుగూరి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా డైలీ యోగా చేయాలి. యోగా చేయడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. మన ఆత్మ, శరీరం మన ఆధీనంలో ఉంటాయి.యోగా చేద్దాం,అందరూ ఆరోగ్యంగా ఉందాం , హద్దులు దాటి యోగా సెలెబ్రేట్ చేసుకుందాం అని తెలిపారు.

## వ్యక్తికి 3 సంవత్సరాల జైలు శిక్ష

• **ఎస్పి డివి శ్రీనివాసరావు**

**టీ మీడియా, జూన్ 18, మెదక్ జిల్లా ప్రతినిధి:**



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి . డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ కోనేటి రాజు అనే వ్యక్తి 2019 లో 6 సంవత్సరాల బాలిక తన సోదరుడితో ఆడుకుంటూ ఉండక పల్లీలు ఇస్తానని చేపి బాలికతో ఇంట్లోకి తీసుకు వెళ్లి అసభ్యకరముగా ప్రవర్తించిన. వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి డి.ఎస్.పికిరణ్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత ఎసై ఎండి అహ్మద్ మోహిద్దీన్ సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి %ు% ఎఫ్ ఎ సి పోక్సో కోర్ట్ . జి. నీలిమ ఈకేసులో నిందితుడైన కోనేటి రాజు అనే నేరస్థుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష 1 ,000-రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఎస్పి డివి శ్రీనివాసరావు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

• **డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, డాక్టర్ ఆదిత్య రెడ్డి**

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం మెంటే పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంటే పల్లె రాములు, ధర్మారెడ్డి, రాఘవరెడ్డి, రాజమూరి రాజు,అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహ దాత ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , విశిష్ట అతిథిగా వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొనడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ అంటరానితన నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.మెంటే పల్లె గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి 2018లో నేను విగ్రహం ఇప్పిస్తే నేడు ఆవిష్కరణకు జీవం పోసుకున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి అంటే చాలా ఇష్టం అని వారిని ఎక్కువగా అభిమానిస్తారని తెలిపారు. కుల,మత, సామాజిక ఆర్థిక అంశాలను రూపుమాపడానికి అంబేద్కర్ కృషి చేశారని, అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య,ర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, సతీష్ మాదిగ, జానకి రాముడు,మెంటే పల్లె గ్రామ మాజీ సర్పంచ్ లు దేవన్న, రామకృష్ణ , బారయ్య,హనుమంతు,పెంటన్న యాదవ్, నారాయణ, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, సహదేవుడు, గోవింద్, గంధం నాగరాజు, వెల్టూర్ మహేష్,కిరణ్, గట్టు రాజు,మెంటే పల్లె అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలి

**టీ మీడియా, జూన్ 18,వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు వెనకబడిన తరగతుల బాలిక బాలుర సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించి ప్రజలకు స్వయం ఉపాధి కోసం సహకార అందే విధంగా తోడ్పడాలని కోరుతూ వనపర్తి భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ సన్మాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని పాలమూరు విభాగ కన్వీనర్ అభిలాష్, వంశీ, ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ పార్థివదేహానికి జిల్లెల నివాళి

**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండల్ శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ ఉమ్మల్ల శాంతన్న మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాంతన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటి పెద్ద ను కోల్పోవడం బాధాకరమని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. నివాళులర్పించిన నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, భాస్కర్, సురేష్, రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టి యుసి ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా , జూన్ 18,మంచిర్యాల బ్యూరో:**



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ %-% ఐ ఎన్టియుసితరఫున నూతన డైరెక్టర్ (పర్సనల్ అండ్ వెల్ఫేర్ అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రు ఐ ఏ ఎస్ ని గౌరవప్రదంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఐ ఎన్ టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్.,ఈ సందర్భంగా ఐఎన్టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి వైస్ ప్రెసిడెంట్ శ్రీ వడ్డేపల్లి దాస్ పాల్గొనగా, సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేయాలని నూతన డైరెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

# 80 కోట్లతో హై లెవల్ వంతెన

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపన



**టీ మీడియా,జూన్ 18, పెద్దపల్లి బ్యూరో :**

ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలోని మానేరు వాగుపై హై లెవల్ వంతెన కొరకు 2024 డిసెంబర్ 4 తేదీన పెద్దపల్లి నియోజకవర్గానికి యువ వికాసం నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి రూ. 80 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదల చేసిన నేపథ్యంలో తన పట్టుదలతో టెండర్ పూర్తి చేసుకున్న హై లెవల్ వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో ,,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు.. ఎమ్మెల్యే రావుమాట్లాడుతూ.ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసెందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్ డ్రైవర్లు

### ఒక డ్రైవర్‌కు 156, మరొకరికి 202 పాయింట్ల నమోదు

**టి మీడియా, జూన్ 18,హైదరాబాద్ :**

పిల్లలను మంచి స్కూల్?లో చేర్పించామని అందరికి చెప్పి పొంగిపోతాం కాని, వారు ప్రయాణించే స్కూల్? బస్ ఎలాంటిదో, దాంట్లో డ్రైవర్ ఎలాంటివ్యక్తో తెలుసుకోకుండా వదిలేస్తాం. ఈ నిర్లక్ష్యమే మీ పిల్లల ప్రమాదాలకు కారణం అవ్వొచ్చు. ఈ నేపథ్యంలో కొందరు డ్రైవర్?లు మద్యం సేవించి స్కూల్ బస్ నడుపుతున్న ఘటనలు హైదరాబాద్ నగరంలో వెలుగులోకి వచ్చాయి.మద్యం తాగి వాహనాలు నడపొద్దు అని ట్రాఫిక్ పోలీసులు ఎన్ని ఆంక్షలు విధించినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ యూసఫ్‌గూడ, అమీర్‌పేటలో పాఠశాల బస్సులపై పోలీసులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. కాగా పలు స్కూల్ బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఇందులో రెండు ప్రముఖ స్కూళ్లకు చెందిన బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు పోలీసులు గుర్తించారు. ఒక డ్రైవర్‌కు 156 మోతాదు నమోదు కాగా, మరొకరికి 202 నమోదైనట్టు గుర్తించారు.

## కంప చెట్లను కలుపు మొక్కలను తోలగించాలి



**టీ మీడియా, జూన్ 18, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఇండ్ల మధ్యలో విపరీతంగా కంపతారు చెట్లు, కలుపు మొక్కలు పెరిగాయని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య అన్నారు.పీర్లగుట్ట పంచముఖి అంజనద్రి గుడి దగ్గర గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర మొలిసిన కంప చెట్లను, కలుపు మొక్కలను అలాగే పోలీస్ క్వార్టర్స్ కి వెళ్లే దారిలో ఉన్న ట్రాన్స్ఫారం దగ్గర కంపచెట్లు విపరీతంగా పెరిగాయని వాటిని అధికారులు సంబంధిత సిబ్బందితో తొలగించాలని కోరారు. కంప చెట్లు దట్టంగా పెరగడంతో రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే పరిస్థితి ఉందన్నారు. అలాగే వర్షాకాలం ప్రారంభం అవుతుంది కాబట్టి ఇ మాలాగుట్ట ప్రాంతంలో ఇళ్ల మధ్యలో దట్టంగా మొలచిన కంపచెట్లలో వర్షపు నీరు చేరి నీటి కుంటలాగా తయారవుతుంది. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కంపతారు చెట్లను తొలగించి మురికి కాలువలు లేక మురికి నీరు ఇళ్ల మధ్యలోనే నిలిచి పోతున్నాయి కావున అధికారులు ఈ మురికి నీరు ముందుకు పారుతూ వెళ్లే విధంగా చేయాలని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య కోరారు.

## ఆత్మకూరు మండల బిజెపి నూతన కమిటి



**టీ మీడియా జులై 18 ఆత్మకూర్:**

ఆత్మకూరు మండల కేంద్రంలోని అత్యధిక గృహంలో ఎన్నిక ప్రకటన లో భాగంగా ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంబాలపురం రాము, మక్తల్ సీనియర్ బలరాం రెడ్డి , జయానంద్ రెడ్డి, పాల్గొని మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో నూతన కమిటీనిప్రకటించారు.ఆత్మకూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులుగాపోలేల రాజు, దండు రవి పసుపుల శంకర్, ప్రధాన కార్యదర్శులుగాఎద్దుల ఎల్లన్న, ఎన్ రాఘవేందర్, కార్యదర్శులుగాతెలుగు నరసింహ, సాయికుమార్ యాదవ్ తాతయ్య నరేష్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోజ్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు తంబలి విజయ్ విష్ణువర్ధన్ రెడ్డి , మాజీ ఉపాధ్యక్షులు నరేందర్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి పనులను పరిసిలించిన మంత్రి వాకిటి శ్రీహరి



**టీ మీడియా ,జులై 18, మక్తల్ :**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి ఎం ని లను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు 55 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నూతన 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి ఆసుపత్రి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా శరవేగంగా పనులు జరగాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ను ఆదేశించిన మంత్రి. ఇట్టి కార్యక్రమంలో గౌరవ మంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, లక్ష్మారెడ్డి ,కోళ్ల వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, ఆనంద్ గౌడ్, రాయ్ కోడ్ ఆనంద్ ,లక్ష్మణ్ సింగ్, బోయ వెంకటేష్ , అడ్వకేట్ శ్రీనివాస్, వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, నీలప్ప ముదిరాజ్, శివరాంరెడ్డి, దండు రాము తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ, అంకుల్ కలిసి నాన్నను చంపుతుంటే చూశా

- పోలీసులతో తొమ్మిదేళ్ల బాలుడు..!



**టి మీడియా, జూన్ 18,అళ్వార్ :**

ఓ హత్య కేసులో మృతుడి తొమ్మిదేళ్ల కుమారుడే ప్రత్యక్ష సాక్షి అయ్యాడు. ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. హత్య జరిగిన గదిలోనే పడుకున్న బాలుడు నిద్రపోయినట్టు నటిస్తూ ఆ హత్యను కళ్లారా చూశాడు. ఆ తర్వాత తన భర్త అనారోగ్యంతో మరణించాడని తల్లి చెప్పగా.. తల్లే తన తండ్రిని హత్య చేయించిందని బాలుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజస్థాన్‌లోని అళ్వార్‌జిల్లాలో పది రోజుల క్రితం జరిగిన ఈ హత్య ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే.. అళ్వార్‌లోని ఖెర్లీ ఏరియాకు చెందిన మాన్ సింగ్ జాతవ్, అనితి ఇద్దరూ భార్యాభర్తలు. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో అనితకు ఖాసీరామ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. అనిత కిరాణం దుకాణం నడుపుతుండగా.. అక్కడే ఖాసీరామ్ కచోరీలు అమ్ముతుంటాడు.ఈ క్రమంలో వారి వివాహేతర బంధానికి అడ్డులేకుండా మాన్‌సింగ్ జాతవ్‌ను చంపేయాలని ఇద్దరూ ప్లాన్ చేశారు. అనుకున్న ప్రకారం ఈ నెల 7న అర్ధరాత్రి ఖాసీరామ్ మరో ముగ్గురు కిరాయి హంతకులను తీసుకుని అనిత ఇంటికి వచ్చాడు. అప్పటికే మాన్‌సింగ్, అతని కుమారుడు వేర్వేరు మంచాల్లో నిద్రపోతున్నారు. తలుపు చప్పుడుకు బాలుడికి మెలుకువ వచ్చినా.. ఏదో జరుగుతుందని గ్రహించి భయంతో నిద్రనటించాడు.దాంతో నిందితులు కూడా బాలుడు నిద్రలో ఉన్నాడని భావించి.. మాన్‌సింగ్ ముఖంపై దిండుతో అదిమి ఊపిరిరాడకుండా చేసి చంపారు. ఆ సమయంలో మాన్‌సింగ్ ఏమాత్రం కదలకుండా నలుగురు అదిమి పట్టుకున్నారు. హత్యను కళ్లారా చూసిన బాలుడు భయంతో ఏడవడంతో ఖాసీరామ్ బెదిరించి నోరు మూయించాడు. ఆ తర్వాత మాన్‌సింగ్ భార్య తన భర్త ఉన్నట్టుండి మంచంలో పడి చనిపోయాడని ఇరుగుపొరుగుకు చెప్పింది.దాంతో ఇరుగుపొరుగు వచ్చి మృతదేహంపై గాయాలు ఉండటంతో అనుమానించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు విచారణ చేస్తుండగా.. మృతుడి కుమారుడు జరిగింది చెప్పాడు. ఖాసీ అంకుల్ మరో ముగ్గురు కలిసి మా నాన్నను చంపారని, అప్పుడు మా అమ్మ అక్కడే నిలబడి చూస్తూ ఉండిపోయిందని తెలిపాడు. దాంతో పోలీసులు అనితను, ఆమె ప్రియుడు ఖాసీరామ్‌ను అరెస్ట్ చేశారు. మిగతా ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## ట్రక్‌షీట్లపై నచ్చిన నంబర్లు వేసేశారు

- కోట్ల బిల్లులు నొక్కేశారు
- విజిలెన్స్ తనిఖీ నివేదిక

**టి మీడియా, జూన్ 18,అమరావతి బ్యూరో:**

కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం రవాణా చేసే క్రమంలో అవకతవకలకు ఆస్కారం ఉన్న ప్రతీ అంశాన్ని వారు వినియోగించుకున్నారు. ఇష్టారీతిన బిల్లులు చేసుకున్నారు. అధికారులు, గుత్తేదారులు కుమ్మక్కై సర్కారు ఖజానాకు కన్నం వేశారు. 2014 నుంచి 2019 మధ్యలో చోటు చేసుకున్న వ్యవహారాలపై విజిలెన్స్ తనిఖీ నివేదిక చూస్తే నివ్వెరపోవాల్సిందే.ట్రక్‌షీట్ల తేడాల నుంచి రవాణాకు ఉపయోగించని వాహనాల నంబర్లతో రూ. కోట్ల బిల్లులు మార్చేసుకున్నారు. ఇందుకుగాను అప్పట్లో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, సహాయ మేనేజర్‌గా పని చేసిన ఎ.కృష్ణారావు, బి.నాగేశ్వరరావుపై తాజాగా అభియోగాలు నమోదు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరు ఇదివరకే పదవీవిరమణ చేశారు. వీరిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదే విధంగా మరో అయిదుగురిపై విచారణకు అధికారిని నియమించారు.




**అభ్యంతరాల్లేవట**

ధాన్యం రవాణా గుత్తేదారుడిని నియమించేటప్పుడు అప్పటికే పౌరసరఫరాలలో స్టేజి-1, 2 కాంట్రాక్టర్లుగా చేసినవారిని తీసుకోకూడదు. అప్పటి సహాయ మేనేజర్ నాగేశ్వరరావు బి.శ్రీనివాస్ అనే స్టేజి-1 గుత్తేదారునే నియమించారు. దీనిపై ఉన్నతాధికారులకు, కొనుగోలు కేంద్రాలకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో రైతులే చాలావరకు సొంత వాహనాలతో తమ పంటను మిల్లులకు తరలించుకోవాల్సి వచ్చింది.2014-15 ఖరీఫ్‌లో సుమారు 8 లక్షల టన్నుల పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిసినా ట్రక్‌షీట్లు కేవలం 15వేలు మాత్రమే ప్రింట్ చేయించారు. ఆ షీట్లు అయిపోయిన తర్వాత కొత్తగా ప్రింట్ చేసిన పుస్తకాలను కొనుగోలు కేంద్రాలకు ఇవ్వలేదు. ఏపీ 05 టీటీ 6381 నంబరు వాహనంతో ఒకే రోజు 16 సార్లు మిల్లుకు ధాన్యం తీసుకువెళ్లినట్లు ట్రక్‌షీట్లు పెడితే ఏ అభ్యంతరం లేకుండా బిల్లులు ఇచ్చేశారు. ఇదే తరహాలో ఒకే రోజు మూడు కంటే ఎక్కువసార్లు తమ వాహనాలను మిల్లులకు రవాణాలో ఉపయోగించినట్లు 3,584 ట్రక్‌షీట్లు పెట్టి సొమ్ము చేసుకున్నారు. గుత్తేదారు ట్రక్‌షీట్‌పై ద్విచక్రవాహనం, ఆటోరిక్షా, టాటా మేజిక్ వాహనాల నంబర్లు వేసినా పరిశీలించకుండానే బిల్లులు చేసేశారు. ఇలా 635 ట్రక్‌షీట్లపై నచ్చిన వాహనాల నంబర్లు వేసేశారు.

**వీరిపై సైతం అభియోగాలు**

ధాన్యం రవాణా విషయంలో సరైన పరిశీలన లేకుండా ముందస్తు చెల్లింపులు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్నవారిపై కూడా విచారణ కొనసాగనుంది. అప్పటి పౌరసరఫరాల సంస్థ మేనేజర్ టీవీఎస్‌జీ కుమార్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్.రామ్మోహన్, అకౌంట్స్ విభాగం సహాయ మేనేజర్ వడ్డి మోహన్‌బాబు, మరో సహాయ మేనేజర్ ఎంజే రాజ్‌కుమార్, సయ్యద్ ఇబ్రహీంపై శాఖపరమైన విచారణకు ప్రెజెంటింగ్ అధికారిగా డీఆర్వో వెంకటరావును నియమించారు.

## జగనన్న కాలనీల్లో కట్టని ఇళ్లు

- రూ.2 కోట్లు కొట్టేసిన అక్రమార్కులు

సృష్టించినట్లు విచారణలో నిర్ధరణ అయ్యింది. ఈ క్రమంలో 2023లో దాదాపు రూ.2 కోట్ల వరకు అక్రమార్కులు స్వాహా చేసినట్లు ప్రాథమికంగా లెక్కలు తేల్చారు.పెడన పట్టణంలోని గుడివాడ రోడ్డులో పల్లోటి-1,2తో పాటు 1వ వార్డు పరిధిలో పైడమ్మ తల్లి లేఔట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మూడింటికి దాదాపు 38.02 ఎకరాల భూములను గత ప్రభుత్వంలో రైతుల నుంచి సేకరించారు. వీటిలో 2144 మందికి ఒక సెంటు చొప్పున స్థలాలు కేటాయించగా 1130 మంది ఇళ్లను పూర్తి చేశారు.పల్లోటి 1, 2 లేఔట్లలో పెద్దగా అక్రమాలు జరగనప్పటికీ పైడమ్మ తల్లి లేఔట్‌లో మాత్రం 126 ఇళ్లను అసలు నిర్మించకుండానే ఒక్కో ఇంటికి ప్రభుత్వం చెల్లించే రూ.1.80 లక్షలను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఒక్కో ఇంటికి 100 బస్తాల సిమెంటు, 450 కిలోల ఇనుము, 4 ట్రాక్టర్ల ఇసుక ఇచ్చినట్లు రికార్డులను సృష్టించారు. వీటి విలువ సుమారుగా రూ.60 వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**నకిలీ జియో ట్యాగింగ్ :**

గృహ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు ముందుగా ఏపీ హౌసింగ్ యాప్‌లో జియో ట్యాగింగ్ చేస్తారు. ఈ బాధ్యతలను సచివాలయ అమినిటీ కార్యదర్శులు నిర్వహించారు. నకిలీ ఇళ్లకు జియో ట్యాగింగ్ చేసే సమయంలో పక్కనే పూర్తయిన ఇంటిని ఈ నంబరుపై ట్యాగింగ్ చేసి ఎంబుక్ రికార్డు చేశారు. ఆ తర్వాత గృహ నిర్మాణ ఏఈ దీనికి డిజిటల్ కీ ఇవ్వడంతో బిల్లులు ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన తర్వాత ఏఈల బదిలీలు జరిగాయి. పెడన అర్బన్‌కు కొత్తగా ఏఈగా వచ్చిన మాధవి ఈ కాలనీపై అనుమానం వచ్చి విచారణ నిర్వహించగా 126 ఇళ్లు అసలు నిర్మించకుండానే బిల్లుల చెల్లింపులు జరిగాయని నిర్ధరించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

**సచివాలయ ఉద్యోగులకు తాఖీదులు**

పట్టణంలోని నాలుగు సచివాలయాల అమినిటీ కార్యదర్శులకు హౌసింగ్ ఏఈ ఇప్పటివరకు మూడుసార్లు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. చివరిగా ఈ నెల 10న నోటీసు అందజేశారు.ఈ నెలాఖరు లోపుగా ఇళ్లను నిర్మించకుంటే తదుపరి చర్యలకు హౌసింగ్ పీడీకి సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. దీంతో కార్యదర్శులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. అప్పట్లో తమపై ఒత్తిడి తీసుకొచ్చి నకిలీ బిల్లులు చేయించిన వైఎస్సార్సీపీ నేతల చుట్టూ కార్యదర్శులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ 126 ఇళ్లకు సంబంధించి దాదాపు రూ.2 కోట్ల పైచిలుకు నిధుల స్వాహా జరిగినట్లు నిర్ధారించామని ఏఈ చెప్పారు.

### తెలంగాణ ప్రయోజనాలకు

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గోదావరి-బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబిలిటీ నివేదిక సమర్పించిందని, రాష్ట్రంలోకి గోదావరి రెంజల్ మండలం కందకుర్తి వద్ద ప్రవేశిస్తోందని, రాష్ట్రంలో గోదావరిపై తొలి ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పీ అని, తుమ్మిడిహట్టి వద్ద 2007లో ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు తలపెట్టారని, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 4 రిజర్వాయర్లు డిజైన్ చేశారని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే లక్ష్యంతో రూపొందించారని వివరించారు.పోలవరం-బనకచర్ల విషయంలో విభజనచట్టాన్ని కూడా ఏపీ ఉల్లంఘిస్తోందని ఉత్తమ్ ఆరోపించారు.

బనకచర్లపై ఏపీ కేంద్రానికి ప్రీ ఫీజబిలిటీ రిపోర్టు ఇచ్చిందని, ఏపీ రిపోర్టుపై స్పందించాలని కేంద్రం మమ్మల్ని అడిగిందని తెలిపారు. మేం పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని, సీఎం, నేను రేపు దిల్లీ వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని అన్నారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటిహక్కులకు పెద్ద దెబ్బ అని అన్నారు.గోదావరి-బనకచర్లను పరిశీలించడం రాష్ట్ర హక్కులను కాలరాయడమేనని, పోలవరం-బనకచర్లను మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, పోలవరం-బనకచర్లను తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని అన్నారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తోందని, తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఏపీ వ్యతిరేకించిందని, అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు.ఏపీ ప్రభుత్వ చర్యల గోదావరి అవార్డుకు వ్యతిరేకమని, తెలంగాణ వాటా 968 టీఎంసీలలో కట్టుకునే ప్రాజెక్టులను కూడా ఏపీ వ్యతిరేకించిందని అన్నారు.

బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడా భవిష్యత్‌లో ఎదురుదెబ్బేనని, పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు అధిక నీటి కేటాయింపులను ఏపీ భవిష్యత్‌లో అడుగుతుందని తెలిపారు. మా అభ్యంతరాలను కేంద్రానికి జనవరి 22న చెప్పానని గుర్తు చేశారు. మాకు ఏపీ నుంచి డీపీఆర్ అందలేదని కేంద్రం నుంచి సమాధానం వచ్చిందని, గోదావరి-బనకచర్లపై ముందుకెళ్లొద్దని జల్‌శక్తి శాఖ మంత్రికి మార్చి 3న చెప్పామని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో పాటు, బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, బీఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నిబంధనల ప్రకారం గురుకులాల నిర్వహణ...

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం




**టి మీడియా, జూన్ 18,%-%ఖమ్మం:**ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు.గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పని తీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమలు కుట్టి ఇబ్బంది పడటానికి వీలు లేదని, ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాం సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గురుకులాల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెద్ద స్థాయిలో పెంచాలని, దీనివల్ల పచ్చదనం పెరగడంతో పాటు విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందుతుందని అన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాలలో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ, వన మహోత్సవం కార్యక్రమంలో తాటి, ఈత ఖర్జూర మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ యువతకు ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో బీసీ స్టడీ సర్కిల్ నందు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించేలా చూడాలని అన్నారు. హైదరాబాద్ కు రావాల్సిన అవసరం లేకుండా అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, శిక్షణ మన ఖమ్మంలో అందించాలని అన్నారు. ,స్థానిక ఎమ్మెల్యేల నుంచి బస్సు సర్వీసుల ప్రతిపాదనలు తీసుకొని అందించాలని, డిమాండ్ కు అనుగుణంగా అదనపు బస్సులను కేటాయిస్తామని, రాబోయే రోజులలో హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ బస్సులు వచ్చే నేపథ్యంలో జిల్లాలకు అదనపు బస్సులు అందుతాయని మంత్రి తెలిపారు. .ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.